శేఖర్‌ని లాక్కుపోబోయారు కొందరు.

సుజాత వాళ్ళని ఆపుచేసి. "ఇంక చాలు ఊరుకోండి! ఈపాటికి బుద్ధొచ్చుంటుంది హీరోకి! ఇక వదిలేయండి పాపం" అంది పళ్ళు కొరుకుతూనే.

"ఏమిటమ్మా! ఇటువంటి బేవార్సుగాణ్ణి వదిలేయమంటావా!" అని కళ్ళు పెద్దవి చేసారు అందరూ.

"నామాట విని వదిలేయండి. ఇతనెవరో కాదు నా క్లాసమేటే. ఏదో బుద్ధి గడ్డితిని చేసాడీ రోజు. ఇక బుద్ధొచ్చుంటుంది." అని బతిమాలింది సుజాత.

ఆ జనం విసుక్కుంటూ. "ఇదెక్కడి లిటిగేషనురా. మధ్యన మనం ఫూల్స్ అయ్యాం. వాళ్ళూ వాళ్ళూ ఒకటే. పోదాం పదండిరా" అంటూ సుజాతని కూడా సున్నితంగా తిట్టుకుంటూ, చెల్లా చెదరయి పోయారు.

ఇంకా పూర్తిగా తేరుకోని శేఖర్‌నిచూసి సుజాత. "జాగ్రత్త! బి కేర్‌ఫుల్! సుజాత అంటే ఇప్పటికయినా తెలిసిందా!" అని ఓ ఉరుము ఉరిమి అప్పుడే ప్లాట్‌పారమ్ దగ్గరకొచ్చిన ముమ్మిడివరం బస్సెక్కి కూర్చుంది. విగ్రహంలా నిలబడిపోయాడు శేఖర్.

---

"నాంపల్లి స్టేషను కాడ...." సినిమా పాట ట్రాన్సిస్టర్‌లో వీనుల విందు చేస్తున్నది. ఉన్నది నాంపల్లి స్టేషన్లో కాబట్టి ఆ పాట అద్భుతమనిపించింది. స్టేషన్ చాలా సందడిగా ఉంది. టీ. కాఫీల అరుపులూ. హడావిడిగా తిరిగే ప్యాసింజర్లు. జీవితమే ఒక ప్రయాణం. ఆ ప్రయాణంలో ఆశమాత్రం పెట్టుకోలేదు. ఆ రోజుల్లో.... యూనివర్సిటీలో స్నేహితులతో ఎంత సందడిగా గడిచిపోయిందో తలచుకుంటే మనసెంత హాయిగా ఉంటుందో! ఈ ఇంటర్వ్యూ అయినా తనను గట్టెక్కిస్తే తనకో ఉద్యోగం వస్తే తన సంపాదన కోసం చూసే తండ్రి. తల్లి. చెల్లిని ఆనం




# స్పందన

ఈ హైద్రాబాదు నుంచి వార్తేప్రయాణం ఓ కొత్త మలుపు. హైదరాబాదు రాజధాని నగరం అవడం వలన అందంగా. విశాలంగా భాగ్యనగరంలా కనిపించింది తన కళ్ళకు. తన జీవితంలో మొదటిసారి హైదరాబాద్ వచ్చాడిలా ఇంటర్వ్యూకి. ఎం. ఏ. ఫస్ట్ క్లాసులో పాసై పట్టువదలని విక్రమార్కునిలా ఈ ఐదేళ్ళ బట్టి కొన్ని వందల ఇంటర్వ్యూలకి వెళ్ళేడు తను- ఉత్తర దక్షిణలు లేక తన ఎం. ఏ. సర్టిఫికేట్ తనను వెక్కిరిస్తోంది. కానీ ఏదో ఆశ.... ఈసారి కూడా ఇంటర్వ్యూ ఎప్పటిలాగా బాగానే చేశాడు. కానీ తను మాత్రం ఉద్యోగం వస్తుందని దింపచేయవచ్చు.. మనసంతా పరిపరివిధాల ఆలోచిస్తున్నది!

"మాస్టారూ ఇక్కడున్నారా మీరు. ఇంత సేపటి నుంచి మీ కోసమే చూస్తున్నాను. అమ్మయ్య-ఇప్పటికి కనబడ్డారు. సంతోషం. మనది వైజాగ్ కదూ!...." కొత్త వూరిలో అపరిచిత వ్యక్తి తనను తను పరిచయం చేసికొన్నాడు.

'ఈ మనిషినెక్కడా చూసినట్లు లేదే. బహుశా మరచిపోయి వుంటానేమో' అనుకుని -"మీకెలా తెలుసు" అడిగాను.

"ఆఁ మీరు నాకు బాగా తెలుసు. నన్ను మర్చిపోయి వుంటారు. అలాఅంత తొందరగా మర్చిపోతే ఎలాగండీ! రామగోపాలం ఎలా వున్నాడు!"

"రామగోపాలమా. అసలు అలాంటి వ్యక్తి నాకు తెలియదే. ఓహ్ డాక్టర్ గోపాలకృష్ణ గురించా మీరు మాట్లాడేది?" నాకు బాగా పరిచయమున్న వ్యక్తి. అతన్ని గురించి మాట్లాడుతున్నాడేమోనని చెప్పాను బాగుండదని.

"అవునండీ. వాడే! ఆ డాక్టర్ కృష్ణగాడ్ని నేను రామగోపాలం అనిపిలుస్తాలెండి! నాకు చాల మంచి ఫ్రండ్. మిమ్మల్ని గోపాలం గాడితో చాలాసార్లు చూశాను. అయినా మనం మనం వాల్తేరు వాళ్ళం కదా! ఇందాకటినుంచి మీరు పడుతున్న బాధ అంతా చూసి. వుండలేక పలకరిద్దామని వెతుక్కుంటూ వచ్చేశా. మిమ్మల్ని చూస్తే నా తోడబుట్టిన తమ్ముడ్ని చూసినట్లుంది. వెధవ-వైజాగ్‌లో డిగ్రీ వెంగబెడుతున్నాడు."

"నేను బాధపడడమా. అలాంటిదేమీ లేదే...." అన్నాను. చాల కలగొలుపు మనిషిలా వున్నాడు. చూస్తే చాల ముచ్చటేసింది. మనుషులంతా ఇలావుంటే కొత్త పాత వుండనే వుండదు!

"అదేనండి.... ఇంవాక మీరు చాల సేపు

'క్యూ'లోనిలబడి రిజర్వేషన్ కోసం ప్రయత్నిస్తున్నారు కదండీ. మీ ఆశ నిరాశచేసిన ఆ ఫూల్ బుకింగ్ క్లర్క్‌మీద నాకు చాలా కోపం వచ్చిందండీ! నేను వాడి వక్కనేగా కూర్చుందీ! అక్కడ ఏమైనా రికమెండ్ చేస్తే క్యూలో ఉన్న వాళ్ళు గోలచేస్తారని ఊరుకున్నా. మికోసం చాలా సేపటి నుంచి వెతుకుతుంటే ఇప్పటికి దొరికారు. మాదీ వాల్తేరే కదండీ....మిమ్మల్ని చూస్తుం ఆత్మీయులందరినీ ఒక్కసారి చూసినంత ఫీలింగ్ వచ్చింది. అందులో గోపాలం ఫ్రెండ్ కదండీ మీరు. మీతో మాట్లాడుతుంటె వాడితో మాట్లాడినట్లుంది. డిగ్రీ అయిపోగానే స్టేషన్లో ఉద్యోగం దొరికింది. ఇక్కడ ఉండిపోయా. నేను సికిందరాబాద్ స్టేషనో బుకింగ్ కౌంటర్లో పనిచేస్తున్నా. ఈ రోజు సెలవులో ఉండి ఇక్కడ స్టాఫ్‌ను ఓ సారి పలకరిద్దామని వచ్చా. సికిందరాబాద్ పోదాం పదండి. అక్కడ స్టాఫ్‌అంతా మా కొలిగ్స్! నే చెప్పినట్లు వింటారు కాబట్టి మికు ఫ్రీగా అక్కడ రిజర్వేషన్ దొరుకుతుంది లెండి. మీరేమీ రిజర్వేషన్ గురించి వర్రీ కావద్దు" గుక్క తిప్పుకోకుండా చెప్పాడు.

చోటుకాని చోటు మనవాడొకడు పరిచయమయ్యాడని మనసు చాలా సంతోషించింది. రిజర్వేషన్ వీడి పుణ్యాన దొరికితే. కనీసం ఈ రోజైనా కంఫర్ట్‌గా వెళ్ళవచ్చు. ఆటో బేరంచేసి తను సికిందరాబాదు స్టేషనుకు తీసుకొనివచ్చాడు.ఆటోబిల్లు16రూపాయలుచూసి గుండెలుబాదుకున్నా ఇందాక నాంపల్లిస్టేషన్లో కూల్‌డ్రింక్ బలవంతంగా తాగించి. ఆ డబ్బులుకూడా ఆ అపరిచిత వ్యక్తే ఇవ్వడంతో మొగమాటంతో డబ్బులివ్వక తప్పలేదు. ఆటోడబ్బులుకూడాతనేఇస్తానన్నాడు.

అయినా తనపని కదా! తనే ఇచ్చేశాడు.

"మీరిక్కడ కూర్చోండి మాస్టారూ, నేను చిటికలో రిజర్వేషన్ సంగతి చూసి వస్తాను. ఆ, అన్నట్లు మీ పేరు...."బుర్ర గోక్కున్నాడు.

"రాంబాబు" చెప్పాను.

"నేను సూర్యానండీ"నతుర్రుమన్నాడు. చూస్తుండగానే బుకింగ్ రూంలో దూరాడు. అందరినీ పలకరిస్తున్నాడు. మంచి కలగలుపు మనిషి- అనుకున్నాను. అందరూ అతనికి పరిచయస్తులులాగ కనబడ్డారు. మనస్సు స్థిమితపడింది. రిజర్వేషన్ దొరుకుతుందని నమ్మకం కుదిరింది. జీవితంలో రైల్వే రిజర్వేషన్ ఏరోజుకారోజు ఇంత సులభంగా దొరుకుతుందని కలలో కూడా తను ఎన్నడూ ఊహించలేదు.

ఇంతలో వచ్చాడు సూర్యం.

"మాస్టారూ, మీరు చాల లక్కీ అండి. మీదే ఆఖరు రిజర్వేషన్. మా ఫ్రెండ్‌ని ఒప్పించేసరికి తల ప్రాణం తోకకు వచ్చిందనుకోండి. బ్రతిమాలి చేయించాను. డబ్బులివ్వండి టికెట్ తెస్తాను."

వంద రూపాయల నోటు అందించాను. రెండడుగులు వేసిన వాడల్లా మళ్ళీ వెనక్కి వచ్చి "మాస్టారూ మా ఫ్రెండ్ చిల్లరఅంటే విసుక్కుంటాడు. అసలే అబ్లిగేషన్ కేసు కదా! ఈ వందరూపాయలు తీసుకొని టికెట్ ఖరీదు ఖచ్చితంగ యాభై రెండు రూపాయలు యాభై పైసలు ఇయ్యండి"

చేసేదిలేక నా దగ్గరఉన్న చిల్లర అంతా ఇచ్చేశాను. "అర్ధరూపాయి తక్కువ వచ్చింది"

"అర్ధరూపాయిది ఏముందిలెండి ఒక్క నిముషంలో టికెట్ తెస్తా" తుర్రుమన్నాడు సూర్యం మళ్ళీ బుకింగ్ రూంలోకి.

అరగంట గడిచింది....సూర్యం బయటకు రాలేదు....బుకింగ్ రూంలోకి తొంగి చూశాను. ఎక్కడా కనబడలేదు. ఎందుకో నాకు అనుమానం వేసింది. సూర్యంతో మాట్లాడిన క్లర్క్‌ని సూర్యం గురించి అడిగాను. అతను విసుక్కొని అటువంటి పేరుగల వ్యక్తి ఇక్కడెవరూ పని చెయ్యడము లేదని చెప్పాడు.

నమ్మించి ఇటు నుంచి వెళ్ళి తెలివిగ అవతల ద్వారం నుంచి బయటకు జారుకున్నాడన్న మాట. ఇడియట్!

ఇంతలో'ది గోదావరి ఎక్స్‌ప్రెస్ ఈజ్ కమింగ్ టుదిప్లాట్‌ఫారమ్ నెంబర్ టూవిత్ ఇన్ ఎ ఫ్యూ మినిట్స్'- స్పీకర్ అరచింది. గుండెల్లోరైళ్లు పరిగెత్తాయి. ఫ్లాట్ ఫారం అంతాసూర్యంకోసం వెదికాను.ఇంకెక్కడి సూర్యం....చేసేది లేక ఇంకొక టికెట్ కొందామని కౌంటర్ దగ్గరకు పరుగున వెళ్ళాను. క్లర్క్‌నా ముఖం ఎగాదిగాచూసి వందరూపాయలనోటు దొంగనోటని నా ముఖాన విసిరికొట్టాడు. నేను సంగతంతా వివరించబోతే కసురుకుని పోలీసులను పిలుస్తానన్నాడు. వంద రూపాయలనోటు పరీక్షగాఇటు అటు చూశాను. దొంగనోటే! చాకచక్యంగా ఈ నోటు కూడాసూర్యంగాడు మార్చేసాడన్న మాట. చేసేదిలేక ఇంకో వంద ఇచ్చి చిల్లర తీసుకొన్నా. జేబులో డబ్బులున్నాయి కాబట్టి సరిపోయింది. లేకుంటే నా గతి....టికెట్ పట్టుకుని ప్లాట్ ఫారంవైపు పరుగెత్తి కదుల్తున్న రైల్లో చేరా. ఆశగా ప్లాట్‌ఫారం అంతా వెదికాయి నా కళ్ళు. "నాంపల్లిస్టేషన్ కాడ...."ఎవడో గుడ్డివాడు కంపార్ట్‌మెంట్‌లో పాడుతూ అడుక్కుంటున్నాడు. నాకు జుట్టు పీక్కోవాలనిపించింది. ●

# శ్రీవిద్య ప్రదర్శించిన నృత్య విద్య

నర్తకికి వుండవలసిన అంగాంగ సౌందర్యం మణికి పుచ్చుకున్న కుమారి శ్రీవిద్యా నాగేశ్వరరావు అరంగేట్రం (ప్రారంభ నృత్య) కార్యక్రమం విజయదశమినాటి రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో కనులకింపుగా జరిగింది.

శ్రీమతి సుమతీ కౌశల్ చెంత నృత్యాభ్యాసం చేసిన కుమారి శ్రీవిద్య ప్రదర్శించిన "మహిషాసుర మర్దిని స్తోత్రం" పలువురు ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించింది.



పిదప ఆమె ప్రదర్శించిన "మండూక శబ్దం"లో కుమారి శ్రీవిద్య హావభావాలు చెప్పుకోదగినవి.

కుమారి శ్రీవిద్యలోని లయజ్ఞానం వల్ల ఆమె ప్రదర్శించిన గొల్లకలాపం,తరంగం, తిల్లానా ఇత్యాది నృత్యాంశాలు ప్రేక్షకులను రంజింపచేశాయి.

ఈనృత్య కార్యక్రమానికి శ్రీమతి సుమతీ కౌశల్ నట్టువాంగం నిర్వహించారు. శ్రీ తంపెళ్ళ సూర్యనారాయణ గానంతో. శ్రీ కె. సుదర్శనాచార్య మృదంగంతో. శ్రీ పి. కుప్పుస్వామి వయొలిన్‌తో శ్రీ కె. జి.కె దేవర వేణుతో సహకరించారు.

కుమారి శ్రీవిద్య - విద్యావంతురాలు. రచనా ప్రావీణ్యంగల శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు. శ్రీమతి కాశీనాథుని సువర్చలాదేవి దంపతుల ద్వితీయ పుత్రిక.

—టి. ఉదయవర్లు